● కొత్త రచయితలు మాత్రమే ఇన్లాండ్ కవర్‌మీద కథలు రాసి పంపాలి.

## సాంప్రదాయం

ఆర్.టి.సి బస్సు రద్దీగా వుంది. ఆడవాళ్ళ సీట్లలో మగ మహారాజులు ఆసీనులయ్యారు. పాపం ఆడవాళ్ళు చేసేది లేక నిలుచున్నారు. కండెక్టర్ టిక్కెట్ అంటూ పద్మవ్యూహంలో అభిమన్యునిలా దూసుకుపోతున్నాడు. ఒకావిడ చంకలో పిల్లవెత్తుకుని వుంది. "టిక్కెటు" అన్నాడు. పిల్లాడ్ని దించి టిక్కెటుకు చిల్లరిచ్చేసరికి వాడు ఒక్కటే ఏడువు. ఇంతలో స్టేజి వచ్చింది. డోర్ దగ్గరున్న వాళ్ళు చకచకా దిగిపోయారు.

అక్కడ ఎక్కింది ఓ ముసలావిడ యాభై ఏళ్ళు వుండొచ్చు. "టిక్కెట్" అన్నాడు కండక్టరు. ఆవిడ అద్దాలు సరిచేసుకుంటూ చిల్లర ఇచ్చింది. ఆడవాళ్ళ సీట్లలో మగవాళ్ళు కూర్చోవడం ఆమెకు బాధనిపించింది. "ఆడవాళ్ళ సీట్లలో నుంచి వాళ్ళను లెగమనండి? అంది కండక్టర్‌తో. కండక్టర్ ఎగాదిగా చూసి నువ్వే చెప్పు అన్నట్లు సైగ చేశాడు. ఆవిడ మగవాళ్ళను ద్దేశించి "ఇవి ఆడవాళ్ళ సీట్లు కాస్త పైకి లేస్తారా" అంది మర్యాద పూర్వకంగా. వాళ్ళల్లో వాళ్లు చిరునవ్వు నవ్వుతున్నారు. కాని ఎవరూ లేవలేదు. వాళ్ళల్లో అక్షరాస్యులు వున్నారు, నిరక్షరాస్యులు వున్నారు.

అంతమందిలో ముసలావిడ ఆ మాట అడిగేసరికి మిగతా వాళ్ళకు ధైర్యం వచ్చింది "వాళ్ళు లేవరు" అన్నారు ముసలావిడతో.

ఆవిడ "ఎక్స్‌క్యూజ్‌మీ" అవగానే అందరూ ఆమె వంక చూశారు. "ఆడవాళ్ళను గౌరవించడం మన సాంప్రదాయం, వారికి కేటాయించిన సీట్లలో వారికే కూర్చోనివ్వాలి" అంది ఇంగ్లీషులో. మీకు తెలీదు అని గడగడ ఇంగ్లీషులో దంచేస్తుంటే మగాళ్ళంతా లేచి నిలుచున్నారు. చటుక్కున ఆడవాళ్ళు ఆ సీట్లలో ఆసీనులయ్యారు. "ఇదీ సాంప్రదాయం థ్యాంక్యూ" అంటూ సీటులో కూర్చుంది. ముసలావిడ.

— కె.ఎల్లారెడ్డి





## ఐ యామ్ అన్‌ఫిట్ ఫర్ లవ్

ఎన్నడూ లేనిది ఈరోజు ఉదయం 5 గంటలకే లేచాను నేను. దానికి కారణం ఒకటి వుంది. ఫంక్షన్‌కి వెళ్ళాలి. పొరుగూర్లో....బస్ మిస్సయితే ఎవరిదయినా వెహికిల్ లిఫ్ట్ తప్ప మరోదారి లేదు. వున్న ఆ రెండో బస్సు ఫంక్షన్ టైమయ్యాక వుంది. ఇంత ఆదర, బాదరాగా రెడీ కావడానికి గల అసలు కారణం వేరే వుంది. నా లవ్వర్ వస్తుంది రెండేళ్ళ క్రితం సుమతి పరిచయమయ్యింది. ఆమె అందానికి ముగ్దుడ్నైనాను. ఆ తర్వాతే తెలిసింది. ఆమె మా దూరపు బంధువుల అమ్మాయని. ఇంకేం నా సంతోషానికి పట్టపగ్గాలు లేవు. వరుస బంధుత్వం కలుపుకొని వారింటికి తరచుగా వెళ్ళేవాడిని. ఆ తరచుగా అనేది రోజూ అయ్యేది. ఆరోజులు కొన్ని సార్లు పూటలు అయ్యేవి. ఇంత చేసినా ప్రేమిస్తున్నానని చెప్పలేకపోయేవాడిని. ఎందుకంటే అంతవరకూ వున్న ఫ్రెండ్‌షిప్ కట్‌అవుతుందని.

నిద్రలేని రాత్రులు కూడా గడిపాను. ఒకరోజు నే వెళ్ళేసరికి వారింట్లో చాలా మంది వున్నారు. వాళ్ళకి మా అత్తయ్య నన్నుకూడా పరిచయం చేసింది. వాళ్లు సుమతిని చూస్తానికి వచ్చిన పెళ్ళిచూపులవాళ్ళట. నా నవనాడులు కృంగిపోయిన ఫీలింగ్....విషయం తెలిసి. ఏంచేయాలో తెలీలా. ఒకర్నొకరు మెచ్చారని అప్పడే అనుకున్నారు. అన్ని "విషయాలు" మాట్లాడుకుంటున్నారు. కళ్ళమ్మట నీళ్ళమ్మట నీళ్లు తిరిగాయి. అది వారి కంటపడకూడదని లేచి వస్తుంటే మామయ్య అంటున్నాడు "రేయ్ హరి! 'సుమతి వెడ్స్ మహేష్' అనే బ్యానర్ నీవే అందంగా రెడీ చేయ్యాలా. ఎంతైనా ఆర్టిస్టువి గదా! అని ఇంకేమో అంటున్నాడు. తలవూపుతూ బయటికొచ్చాను. ఎటువెళ్ళాలో తెలీలేదు. వస్తూ వస్తూ నాచేతి మీద చూసుకున్నాను. 'సుమతి' అనే పచ్చబొట్టు మధ్యగా రెండు కన్నీటి బొట్లు. "ఐ యామ్ అన్‌ఫిట్ ఫర్ లవ్...."

టి.వి నారాయణ.